ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబాబాద్

ఆదివారం 15 జూన్ 2025

1

నీట్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం

- జాతీయ స్థాయిలో 14వ ర్యాంకు సాధించిన సాయి దివ్యాన్
- 100వ ర్యాంకు సాధించిన ప్రియాంక
- విద్యార్థులను అభినందించిన యాజమాన్యం

2

WANTED

Required Experienced P.E.Ts

CHAITANYA Model High School

Parkal

Cell : 7337069698

WANTED

Urgent Requirement of Young Male Staff Age : Below 30 Yrs

Accounts Assistant · Agriculture Supervisor · Personal Assistant · Milk Delivery Boy · Residental Cook

Work Location : Kazipet & Rampur

Send your Resume & Photo to the Below Whatsapp No:

9652670405

దేవుడి కన్నా మిన్న.. నాన్న



'నాన్నా.. నీ గురించి కవిత రాయాలంటే నవ్వొస్తోంది.. గుప్పెడు అక్షరాల్లో ఒదిగే మనిషివా నువ్వు..!' అంటూ నాన్న గొప్పతనాన్ని, త్యాగాన్ని అద్భుతంగా వర్ణించారు ఓ కవయిత్రి. ఈ లోకంలో అమ్మను కీర్తించినట్టుగా నాన్నను ఎత్తిపట్టిన దాఖలాలు తక్కువ. ఆయన విస్మరణకు గురైన త్యాగశీలి. అయినా అవన్నీ ఆయనకు పట్టవు. తన పిల్లల ఉన్నతే ఆయన లక్ష్యం. వారి ఆనందమే తన గమ్యం. అందుకోసం ఎన్ని కష్టాలైనా పడతాడు. ఎన్ని బాధలనైనా మునిపంట భరిస్తాడు. అందుకే నాన్న అందరికీ సూపర్ హీరో. పిల్లల తప్పటడుగుల దశలో నాన్నే గురువు. ఈ లోకాన్ని చూపించే చూపుడు వేలు ఆయన. పిల్లలకు భద్రమైన జీవితాన్ని ఇచ్చే వెలుగు ఆయన. పిల్లల విజయాలను మురిసిపోతూ పొంగిపోయే అలుగు ఆయన. నడకను, నడతను నిర్దేశించే మాస్టర్ మాత్రమే కాదు, అనేకానేక సందర్భాల్లో అనునయించే బెస్ట్ ఫ్రెండ్ కూడా. అక్షరాలకు పరిమితం చేయగల అణువు కాదు, ఆయన సముద్రం అంతటి వాడు. కాదు మహాసముద్రం అంతటి వాడు. తనికెళ్ల భరణి నోటి ద్వారా ఫేమస్ అయిన 'నాన్నెందుకో వెనుకబడ్డాడు..' కవిత తెలుసు కదా! పిల్లలకు వెన్నెముక అయి నిలిచిన వాడు ఆయన. అందుకే ఈ లోకం ఆయనను వెనుకబడేసింది. త్యాగశీలురైన నాన్నలందరికీ హ్యాట్సాఫ్ అండ్ 'హ్యాపీ ఫాదర్స్ డే..!!

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్



నాన్న కొట్టిన దెబ్బే జీవితాన్ని మార్చింది

- మంత్రి సీతక్క



నాన్నే నా ధైర్యం.. నా గురువు

- ఎంపీ కడియం కావ్య



నాన్నే స్ఫూర్తి.. ఆయన మాటే వేదం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ప్రతీ ఆడపిల్లకు రియల్ హీరో నాన్నే

- సత్యశారద, వరంగల్ జిల్లా కలెక్టర్

- పిల్లలకు తొలి గురువు.. లోకాన్ని పరిచయం చేసే చూపుడువేలు
- పిల్లల ఉన్నతి కోసం తనని తాను శిథిలం చేసుకుంటాడు
- ఒకప్పుడు నాన్నంటే భయం.. ఇప్పుడు స్నేహశీలి...
- ఆధునిక కాలానికి అనుగుణంగా మారుతున్న పాత్ర
- పిల్లల భవిష్యత్తుకు వెన్నెముక.. సూపర్‌హీరో

నేడు ఫాదర్స్ డే

త్యాగం ఆయన గుణం.. శ్రమ ఆయన నైజం..



2

India's No.1 Institute from Kota Rajasthan

College Code : 38314

MOTION Junior College with IIT-JEE & NEET

AC CAMPUS | DAY & RESIDENTIAL

18 YEARS OF LEGACY

Heartly Congratulations...

స్థాపించిన మొదటి సంవత్సరంలోనే JEE (Main & Advance), INTER, EAPCET - 2025 ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించి... ఈ రోజు విడుదలైన NEET-2025 ఫలితాలలో జాతీయ స్థాయి మార్కులు సాధించిన మా MOTION COLLEGE ఆణిముత్యాలు

Our Results are Testimony of Our Pedagogy...!

NEET-2025 RESULTS

450 Marks G. Shanmukha Sree

429 Marks Shagufta Mahaveen

408 Marks Bandi Renuka

Courses Offered: MPC + IIT-JEE (Mains & Adv.) · BiPC + NEET · MPC + EAPCET · BiPC + EAPCET · NEET Long Term (2026)

NEET LONG TERM Batch Starts on 23-06-2025

ADMISSIONS OPEN FOR 2025-26 IIT-JEE / NEET

Enroll Now Contact us

MOTION HEAD OFFICE Naimnagar, Hanamkonda

9703000850/51/52

OFFICE : Opp: CMR Shopping Mall, Naimnagar, Hanamkonda.

మరో అద్భుత విజయం...!

IIT/Advance, JEE Mains తో పాటు NEET-2025 లో అద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

మొన్న JEE, నిన్న EAPCET, నేడు NEET ఫలితాలతో మరోసారి తమకు తిరుగులేదని నిరూపించిన "శివాని"

495 M. MUKESH HT: 4206103333

451 A. MANOJ HT: 4206104170

443 E. KARTHIK HT: 4208112002

438 A. NISSY HT: 4205111065

JEE Advance - 2025

98 B. ABHINAY · 536 G. RAMESH · 548 J. SURENDAR

632 G. THARUN · 1756 B. SANDEEP · 1944 J. YAKESH

Planning • Hardwork • Success

Shivani JUNIOR COLLEGES

BALASAMUDRAM / ASHOKA COLONY / BHEEMARAM Dist: HANUMAKONDA

వరంగల్ & హన్మకొండ ✆ 6281938394 (B), 8977192728 (G)

అటవీహక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

- మాజీ ఎంపీ, బీజేపీ నేత సీతారాంనాయక్



మహబూబాబాద్ రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అటవీహక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మహబూబాబాద్ మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం 2006 డిసెంబర్ 13న తీసుకువచ్చిన అటవీహక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. దీంతో ఆదివాసీ, గిరిజన, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వకపోవడంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 70 ఏళ్లుగా పోడు భూములను సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గిరిజనులకు హక్కుపత్రాలు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 7 శాతం ఉన్న గిరిజనులకు మంత్రివర్గంలో ఎందుకు చోటు కల్పించ లేదన్నారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. ఈనెల 16న గూడూరు మండల కేంద్రంలో గిరిజన మొర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.

నీళ్లు రావడంలేదని ట్యాంకు వద్ద నిరసన

కేసముద్రం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ పరిధి అమినాపురం ఎస్సీకాలనీలో రెండు నెలలుగా మోటారు చెడిపోయి వాటర్ ట్యాంకు వద్ద నీళ్ల రావడంలేదని శనివారం సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కాలనీలో 30 కుటుంబాలకు ఈ వాటర్ ట్యాంకు ద్వారానే నీరు అందుతుందని, మోటారు మరమ్మతులు చేయించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దండు శరత్, శ్రీను, సుహాసిని, సరిత, విజయ, ప్రియాంక, సుధామణి, గౌతమ్ పాల్గొన్నారు.



అమినాపురం ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంకు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ మండల సహాయ కార్యదర్శి భాస్కర్

రైతు మిత్రులు.. ఆరుద్ర పురుగులు

- గూడూరు మండలం మట్టేవాడలో దర్శనం



రైతు నేస్తం.. ఆరుద్ర పురుగులు. ఇవి దర్శనమిస్తే.. మెండుగా వానలు కురుస్తాయని అన్నదాతల విశ్వాసం. ఆరుద్ర కార్తె అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది.. ఆరుద్ర పురుగులు. ఈ కార్తెలో కన్పించే ఈ పురుగులు ఈ సారి ముందే దర్శనమిచ్చాయి. గూడూరు మండలంలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వాతావరణం చల్లబడడంతో మట్టేవాడ ఏజెన్సీలోని పోడు భూమిలో నల్లని నేలపై ఎర్రని రంగులో నిగనిగలాడుతూ... ఆరుద్ర పురుగులు కనువిందు చేస్తున్నాయి. ఈ పురుగులు కన్పిస్తే రైతులకు శుభసూచికమని, వర్షాలు పుష్కలంగా కురుస్తాయని రైతుల నమ్మకం. ఆరుద్ర పురుగుల దర్శనంతోనే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించుకుంటారని పూర్వీకులు చెబుతుంటారు. అలాంటి ఆరుద్రపురుగులు ఏజెన్సీలో రైతులకు దర్శనమివ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- గూడూరు, (ఆంధ్రజ్యోతి)

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,సౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మస్పోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 25-06-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.1-8-301,1వ అంతస్తు,APRTC బస్‌స్టాండ్ దగ్గర,హనుమకోండ రోడ్, భువనగిరి,యాదాద్రి భువనగిరి జిల్లా-508116.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
ALERPJ2412130009	BAIRAPAKA UMESH	ALERPJ2412280002	SHARATH KUMAR MUDDEPAKA	ALERPJ2412260001	MANJULA INJA
ALERPJ2412180005	SATTAIAH NARAMLA			ALERPJ2501010002	THOTTE BALAKRISHNA

వేలం వేయు తేది: 25-06-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.3-161,మెయిన్‌రోడ్,భూపాలపల్లి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా-506169.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BHPLERE2412110018	THANDA BIKSHAPATHI	BHPLEPJ2412130008	RAJESHWARI VANKUDOTHU		

వేలం వేయు తేది: 25-06-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.2-121,1వ అంతస్తు,పాలకుర్తి రోడ్,స్టేషన్‌ఘన్‌పూర్,జనగాం జిల్లా-506143.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GHNPRPJ2412210003	DINESH LACHATA	GHNPRPJ2412300003	SAMPATH KOTHI		
PLKTYRE2412240009	KATAM RAJU BODIGE	GHNPRPJ2410010003	BHEEMA MALOTHU		

వేలం వేయు తేది: 25-06-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.12-267,IST FLOOR, BESIDE SUDHAKAR PETROL PUMP WARANGAL ROAD HUZURABAD-505468

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JMKNTPJ2412130004	SHIVARATHRI POCHAIAH	HUZRDPJ2412130004	ANAPURAM ESMAIL		

వేలం వేయు తేది: 25-06-2025 వేలం వేయు చిరునామా: 2-3-88,బోడ్లా మధుసూధన్ రావు హాస్పిటల్ ప్రక్కన, రామమందిర్ రోడ్ దగ్గర ,మహబూబాబాద్-506101.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MABOBPJ2409050017	BIRRU KUMAR	KSDRMPJ2409230001	ELUPUGONDA NANI	MABOBPJ2409260007	VANKUDOTH SOMAIAH
KSDRMPJ2412070005	ADAPU VENKANNA	MABOBPJ2412240002	GANGARABOINA ILAIAH	MABOBIP2412310001	NAGESH KADARI

వేలం తేది: 25-06-2025 వేలం చిరునామా:2-2/3-1,1ST FLOOR, PALLAVI MEDICAL & GENERAL STOERS, MAIN ROAD. MULUGU 506343

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MLUGUPJ2409120005	ERRA RAMA	MLUGUPJ2409240002	THANGALPALLY JITHENDER		

వేలం వేయు తేది: 25-06-2025 వేలం వేయు చిరునామా: 20-302 నుండి 304/అ,మొదటి అంతస్తు,ప్రధాన రహదారి,పర్కాల,వరంగల్ జిల్లా -506164.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CDPRKPJ2409060007	GADDAM MAHESH	CDPRKPJ2412160003	CHEPURI RAJU	TPARKPJ2412120001	THIRUPATHI PULUSU

వేలం తేది: 25-06-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-1-61 నుండి8-1-65 వరకు, 1వ అంతస్తు,జననీ కాంప్లెక్స్,హైదరాబాద్ రోడ్,సిద్దిపేట,సిద్దిపేటజిల్లా .502103

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHRILPJ2412190008	GUNDELLI LAVANYA	CHRILPJ2412260009	ARUTLA GEETHA	CHRILPJ2412300008	AEDULA RAMCHANDRAM

వేలం తేది: 25-06-2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 1-4-249, మొదటి అంతస్తు,కూడా రోడ్,కొత్త బస్టాండ్ దగ్గర,సూర్యపేట,సూర్యపేట జిల్లా -508213 .

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
TRMLGPJ2409240008	SOMULU GUGULOTHU				

వేలం. తేది: 25-06-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-8-588,3 వఅంతస్తు,వైష్ణవి హీరో హూండా షోరూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ-506001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WARN2PJ2412090012	JANGILI VENU	KZIP1PJ2412170002	NANDULA MANISHA	HANDAPJ2412260006	LANJAPALLY VINODA

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎం సురేష్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.06.2025
స్థలం: వరంగల్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

1వ అంతస్థు, జై గోవింద్ కాంప్లెక్స్, ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
కిడ్నీ వ్యాధులు: కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్ర పిండాల సమస్యలు, క్రానిక్ & అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్యలు, హీమో డయాలసిస్ మరియు పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు	డా॥ వంశీకృష్ణ నాగళ్ల, MD(NIMS), DM (NIMS), అసోసియేట్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	17-06-2025 3వ మంగళవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
సర్జికల్ గ్యాస్ట్రో వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక జీర్ణకోశ సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు - కామెర్లు, లివర్ గడ్డలు, పిత్తాశయం, పిత్తనాళంలో రాళ్ళు, పేగుపూత అన్ని రకాల కడుపు సంబంధిత కాన్సర్స్, బేరియాట్రిక్ సర్జరీస్, అతి క్లిష్టమైన ఉదరసంబంధిత సర్జరీస్, అత్యాధునిక కీ హోల్ సర్జరీస్	డా॥ విజయ్ కుమార్ సి బడా, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి, హెచ్‌పిబి సర్జన్, మినిమల్ యాక్సెస్ సర్జరీ & రోబోటిక్ సర్జన్, యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ	
కిడ్నీ వ్యాధులు: రోబోటిక్ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజీ, ల్యాప్రోస్కోపిక్ యూరాలజీ, అడ్వాన్స్‌డ్ ఎండోయూరాలజీ, యూరో-ఆంకాలజీ, ఆండ్రాలజీ మరియు మేల్ ఇన్‌ఫెర్టిలిటీ, ఫిమేల్ & న్యూరో యూరాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ	డా॥ రఘువీర్ మాచిరాజు, MS, M.Ch (Urology), కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ల్యాప్రోస్కోపిక్ & రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	18-06-2025 3వ బుధవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్‌మరియు ప్రోస్టేట్ కాన్సర్	డా॥ హేమంత్ ఉదయరాజు, MS (General Surgery), MCh (Surgical Oncology), DNB (Surgical Oncology), సర్జికల్ ఆంకాలజి & మినిమల్ యాక్సెస్ అంకో సర్జరీ & రోబోటిక్ సర్జన్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
కార్డియోథొరాసిక్ కన్సల్టేషన్: అధునాతన అతి చిన్న గాటుతో కీహోల్ గుండె శస్త్ర చికిత్స, కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్, అయోర్టిక్ వాల్వ్ రిప్లేస్‌మెంట్, మైట్రల్ వాల్వ్ రిపేర్, మైట్రల్ వాల్వ్ రిప్లేస్ మెంట్, లెఫ్ట్ వెంట్రిక్యులర్ అన్యూరిజమ్ రిపేర్, ఇస్కీమిక్ వెంట్రిక్యులర్ సెప్టల్ రప్చర్ రిపేర్, థొరాసిక్ సర్జరీ, మినిమల్ ఇన్వేసివ్	డా॥ విశాల్ వి ఖంటే, MBBS, MS, M.Ch (CTVS), G.B. Pant Delhi, కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ - మినిమల్ ఇన్వాసివ్ సర్జన్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ జయకృష్ణ రెడ్డి టి, MS (Ortho), కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ & ఆర్థ్రోస్కోపిక్ సర్జన్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	19-06-2025 3వ గురువారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
సంప్రదించవలసిన వారు: మెడ నొప్పి, భుజం కీళ్ల నొప్పి, మోకాలి మరియు తుంటి కీళ్ల నొప్పి, ముఖములోస్కెలెటల్ నొప్పి, తలనొప్పి, మైగ్రేన్ & ట్రైజెమినల్ న్యూరల్జియా, క్యాన్సర్ నొప్పి పాలియేటివ్ థెరపీ	డా॥ అమరనాథ్ రెడ్డి, MBBS, MD (Anes), EDRA, FIPM, Fellowship in Chronic Pain (University of Toronto, Canada), కన్సల్టెంట్ పెయిన్ మేనేజ్‌మెంట్, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	20-06-2025 3వ శుక్రవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు

అపాయింట్‌మెంట్ కొరకు: 0870 - 2427777 | 2447778 | 2447779 | 707 570 4542

వరంగల్‌లో BiPC-NEET విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళాశాల

RESO MEDICON DOCTORS ACADEMY | JUNIOR COLLEGE

Exclusively for BiPC-NEET

A Legacy of Excellence - Years Together

NEET-2021: 678 Marks T. SAMSKRUTHI H.No. 4205006367
NEET-2022: 660 Marks D. SRIJA H.No. 220410801441
NEET-2023: 635 Marks B. SRIVARSHA H.No. 4205080380
NEET-2024: 678 Marks AMRUTH RAJ H.No. 4205011182

NEET-2025

531 B. POOJA · 505 R. PALLAVI · 492 R. IKSHAVAR · 471 ASMATHUNNISA

464 V. RITHVI · 447 P. SRILEKHA · 440 V.SIRICHANDANA · 440 B.PRASHANTHI

437 N. AMRUTHA · 429 M. SRUTHI · 419 B. HANEESHA · 414 P. RISHITHA

406 NIDA FARHEEN · 402 M.RAMYASRI · 401 PASHAMEE · 401 P.SHANTHAN

and many more.....

Opp: DIG Bungalow, Adalath, Hanumakonda.

Ph: 9154201130, 9154201134

నీట్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం


పి.సాయి దివ్యాన్


బి.ప్రియాంక


ఎం.వినయ్


బి.గణేష్

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2025 ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నీట్‌లో జాతీయస్థాయిలో ఎస్ఆర్ విద్యార్థులు ర్యాంకులు సాధించి మరోసారి ఎస్ఆర్ విజయపథాన్ని ఎగురవేసినట్లు ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. వివిధ కేటగిరిల్లో జాతీయ స్థాయిలో పి.సాయి దివ్యాన్ 14వ ర్యాంకు, బి.ప్రియాంక 100వ ర్యాంకు, ఎం.వినయ్ 226వ ర్యాంకు, బి.గణేష్ 671వ ర్యాంకు సాధించి విజయభేరి మోగించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన 210 మందికిపైగా విద్యార్థులు మెడిసిన్‌లో సీట్లు సాధించే ర్యాంకులు సంపాదించారన్నారు. నీట్‌లో అత్యధిక ర్యాంకులు సాధించి ఎస్ఆర్ కళాశాల పేరును నిలబెట్టిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మహిళా గురుకుల కళాశాలలో

ప్రవేశాలకు దరఖాస్తులు

హసన్‌పర్తి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల భూపాలపల్లిలో 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీలో ప్రవేశాల కోసం మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షలు మించకుండా ఉన్నవారు అర్హులని చెప్పారు. ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్‌టీడీఎస్, బీజడ్‌సీ, ఎంజడ్‌సీ, బీకాం(సీఏ), బీకాం(బీఏ) గ్రూపులలో ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 23వ తేదీలోపు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు (పదవ తరగతి మార్కుల జాబితా, తాజా కుల, ఆదాయ ధృవీకరణ పత్రం) ఆధార్ కార్డు జిరాక్స్ 5 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9121004528, 7013464418, 9502835848 నెంబర్లను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు.

అమెరికా సామ్రాజ్యవాదానికి

తలొగ్గుతున్న మోదీ

- ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను అంతం చేయడమే ప్రధాని లక్ష్యం
- పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

న్యూశాయంపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గి ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరితకాకతీయ హోటల్‌లో శనివారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాంబశివరావు మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితేనే ప్రధాని మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని విరమించారన్నారు. భారతదేశం ఆర్థికంగా జపాన్‌ను దాటి 4వ స్థానం ఆక్రమించిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తోందన్నారు. ఆర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలేదని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు. ప్రతీరోజు రూ.280 నుంచి రూ.320 సంపాదిస్తే పేదలు ధనవంతులుగా మారుతారా..? అని అన్నారు. బతుకుదెరువు లేకుండా ప్రజలు అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారని, రూ.20వేల ఆదాయం ఉన్నా పేదవారిగానే పరిగణించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులు లేకుండా చేయాలని కలలు కంటోందని కూనంనేని విమర్శించారు. మావోయిస్టులు తప్పుచేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్టు పాలనకు నిదర్శనమని అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ కోసం ఏటా రూ.వేల కోట్ల ప్రజల సొమ్మును ఖర్చు చేయొద్దన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరానికి మార్చామని హరీ‌ష్‌రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా..? అని ప్రశ్నించారు. 140 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని తాము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని తెలిపారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క చుక్క నీరు అదనంగా ఇవ్వలేదని, నేడు పంటలకు వచ్చేది ఎల్లంపల్లి నీళ్లేనని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, మద్దెల ఎల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

శివాని విద్యార్థుల విశ్వరూపం


ముఖేశ్


కార్తీక్


మనోజ్


నిస్సీ

రాంనగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్-2025 ఫలితాల్లో హనుమకొండ అశోక కాలనీకి చెందిన శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు తమ విశ్వరూపాన్ని ప్రదర్శించినట్లు కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి తెలిపారు. మదూరి ముఖేశ్ 495, అడెపు మనోజ్ 451, ఇటికాల కార్తీక్ 443, అరికిల్ల నిస్సీ 438 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భగా విద్యార్థులతో పాటు వారి విజయానికి దోహదం చేసిన తల్లితండ్రులు, అధ్యాపకులను కరస్పాండెంట్ స్వామితో పాటు ప్రిన్సిపాల్స్ సురేందర్‌రెడ్డి, చంద్రమోహన్, డైరెక్టర్లు రాజు, రమేశ్, మురళీధర్, సురేశ్, సంతోష్‌రెడ్డి అభినందించారు.

షైన్ విద్యార్థుల విజయకేతనం








ర్యాంకులు సాధించిన షైన్ కళాశాల విద్యార్థులు

రాంనగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ కళాశాలలకు తగ్గట్లుగా నీట్ ఫలితాల్లో షైన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి నుంచి షైన్ విద్యాసంస్థలు నీట్, జేఈఈ, అడ్వాన్స్‌కు ఉత్తమ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకులు ఉత్తమ బోధన ద్వారా నీట్ ఫలితాల్లో జి.కీర్తన 498, కె.సహస్ర 497, డి.ఇందు 437, టి.వెంకటశివాని 427 మార్కులు సాధించారన్నారు. వీరితోపాటు మరో 15 మంది విద్యార్థులు 300 మార్కులకు పైగా సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వెలమలు కలిసికట్టుగా ఉండాలి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, వెలమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

న్యూశాయంపేట, జూన్14(ఆంధ్రజ్యోతి): వెలమ కులస్తులు కలిసికట్టుగా ఉండాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం, కృతజ్ఞత సభ శనివారం హనుమకొండ హంటర్‌రోడ్‌లోని వెలమ సంక్షేమ సంఘం భవనంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ.. వెలమ సంఘంలోని సభ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ ఒక్కతాటిపై నడవాలన్నారు. వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా, నిర్విరామంగా అందరి ఆలోచనలకు అనుగుణంగా వెలమ సంక్షేమ సంఘం అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానన్నారు. వెలమసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పుస్కూరి మోహన్‌రావు ఆశయాలను నెరవేర్చాలన్నారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని వెలమ కులస్తులు అభినందించారు. వెలమ సంఘం ఉపాధ్యక్షులుగా పిన్నింటి బాలచందర్‌రావు, తక్కళ్లపల్లి శ్యాంసుందర్‌రావు, కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా పల్లెపాటి విద్యాసాగర్‌రావు, కోశాధికారిగా సిద్దూరి స్వామిరావు, కార్యవర్గ సభ్యులుగా పుస్కూరి రఘుకుమార్, గండ్ర ప్రభాకర్‌రావు, మార్నేని రవీందర్‌రావు, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, చెన్నమనేని జయశ్రీ, గుజ్జ గోపాల్‌రావు, తక్కళ్లపల్లి అమృతరావు, గండ్ర గోపాల్‌రావు, లింగంపల్లి పాపారావు, పిన్నింటి వెంకటేశ్వర్‌రావు, జలగం రంజిత్‌కుమార్,ఎన్నమనేని శ్రీనివాస్‌రావులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంఘం కార్యవర్గ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెజో మెడికాన్ ఉత్తమ ఫలితాలు


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2025 ఫలితాలలో గత సంవత్సరం మాదిరిగానే రెజో మెడికాన్ వరంగల్ బ్రాంచ్ విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినట్లు రెజో మెడికాన్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. బి.పూజా 531 మార్కులు, ఆర్.పల్లవి 505 మార్కులు, ఆర్.ఇక్షవర్ 492 మార్కులు, అస్మాత్తున్నిసా 471 మార్కులు సాధించినట్లు తెలిపారు. శనివారం రెజో మెడికాన్ సెంట్రల్ ఆఫీసులో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

మోషన్ కళాశాల ప్రభంజనం

రాంనగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్ ఫలితాల్లో మోషన్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. గండ్ర షణ్ముకశ్రీ 450 మార్కులు, షగుప్తా మహవిన్ 429, బండి రేణుక 408 మార్కులు సాధించి వైద్యవిద్యలో ప్రవేశాలకు అర్హత సాధించారన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు, తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పెరుమాండ్ల అనిల్ కుమార్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేశ్, కోటా అధ్యాపకులు అనూప్‌కుమార్, ప్రదీప్ ఎకుమార్ పాఠక్, సురేందర్ సాహి, సిబ్బంది సరోత్తంరెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, శ్రీనివాస్, లడేగే రమేశ్, తాళ్లపల్లి రమేశ్, శనిగరపు సుమన్, మండల రాజు, శశిధర్, అరుణ, శిల్ప, మౌనిక, ఉమ పాల్గొన్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం



WANTED
★ Duty Doctor Required to Work in Jayakrishna Hospital Hanamkonda. Cell.No: 9618101811
AJW-7662

WANTED HOSPITAL STAFF
★ PHARMACY BOYS (Experienced), LAB TECHNICIANS (Experienced), COMPUTER OPERATORS & SUPERVISORS Cont : Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. Timings 12 to 2:00pm.
AJW-521

WANTED TEACHERS
★ Computer Teacher-01, Accountant-01, PET-01, Interested Candidates Can apply ZPHS Ontimamidipally,Inavole(M). Cell.No: 9014978552,9908864606
AJM-13573

WANTED TEACHERS
★ Hindi & English (6th to 10th) Interview on 17-06-2025. Venue : Beside Waddepally Filterbed, HNK. Cont : 6303038900, 9059028628
AJW-237400

WANTED TEACHERS
★ To teach Biology from 7th to 10th & Hindi, English for 1st to 6th, NUR & LKG Teacher's Reqired Eng. Fluency & Experince must. Cont : 9441412898
AJW-237400

WANTED
★ Wanted Drivers భవాని ఖారగొర్రెకుంటలో పనిచేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. Phone Call Timings 11 am to 6 pm. Cell.No: 9396991649
AJW-237399

WANTED
★ హన్మకొండ, శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు అల్ట్రాసౌండ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్ (స్త్రీ/పురుషులు), ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్రదించండి శ్రీదేవి హాస్పిటల్ KRMS రెడ్డి కాంప్లెక్ వెనక కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్.నెం :8985985588
AJW-4113

WANTED
★ హనుమకొండలో గల ప్రముఖ కార్ డెకార్స్ నందు పనిచేయుటకు కార్ ఎలక్ట్రీషియన్స్, సూపర్‌వైజర్స్ (Female) మరియు కార్ వాషింగ్ చేయుటకు Male/Female వర్కర్స్ కావలెను. సంప్రదించండి 7995621165, 6303776310
AJW-403

WANTED
★ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మాసిస్టు ల్యాబ్ టెక్నీషియన్, సిస్టమ్ ఆపరేటర్స్ మరియు PRO's with own 2 wheeler Vehicle, Helpers కావలెను. జీవన్ లైఫ్ హాస్పిటల్ హన్మకొండ కాకాజీ కాలనీ. సంప్రదించండి 9989510003
AJW-237388

WANTED
★ భారతీయ డే-కేర్, నర్సరీ-2 ప్లే స్కూల్, ఇందిరమ్మ విగ్రహం, కాశిబుగ్గ, గట్టి పునాదిలో నిర్మించే 27 సం।।ల స్కూల్ చూడండి. సంప్రదించండి 8801066232
AJW-237375

JOBS / WANTED
★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executies & Electricians అర్జెంటుగా కావలెను. సంప్రదించండి 9392290593
AJW-6630

అర్జెంటుగా కావలెను
★ వరంగల్ MGM దగ్గరలో హోటల్‌లోకి లేడీ వర్కర్స్ కావలెను. Fast food Master కావలెను. Time 6 am to 5 pm Free Food MG Road, Warangal. Contact : 9573637686
AJW-237395

కావలెను
★ హన్మకొండలో గల రామప్ప జూనియర్ కళాశాలలో పని చేయుటకు వార్డెన్స్ (8), Male (4), Female (4), టెలికాలర్స్ (2), రిసెప్షనిస్ట్ (2) కావలెను. సంప్రదించండి 7416936037, 6301274545
AJW-15797

PLOT FOR SALE / LEASE
★ Plot for Sale or Lease at Palsapally Road, Mulugu District. Contact : 9110545738
AJW-237342

PLOTS FOR SALE
★ LRS ప్రొసీడింగ్స్‌తో 300 గజాలు తూర్పు ఫేసింగ్ GWMC # 28-5-474/1 ఒక రూము పర్మిషన్‌తో వేసి ఇంటి పన్ను చెల్లిస్తున్న చుట్టూ 6 ఫీట్ల కాంపౌండ్ వాల్ కట్టి గేటు పెట్టిన Property అమ్మబడును. సంప్రదించండి 9395561655
AJW-237329

ఫ్లాట్ అమ్మబడును
★ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌కు 100 మీటర్ల దూరంలో 700 గజాల కమర్షియల్ స్థలం (ఫ్లాట్) అమ్మబడును. పూర్తి వివరాలకు సంప్రదించండి 9848087304,9848593429
AJW-237081

HOUSE FOR SALE
★ Kothawada 80 feet Road 306 Yards G+1 Building అమ్మబడును. సంప్రదించండి 9010502510 / 8074921221
AJW-226350

HOUSE FOR SALE
★ ఫ్లాష్ ఫ్లాష్ ఘట్కేసర్ NFC (Hyd) సెమీ గేటెడ్ కమ్యూనిటీ 167 yds 1100 sft 67 లక్షలు. Indp. ఇల్లు & 183 yds ప్లాటు 37 లక్షలు. డైరెక్ట్ ఓనర్. ఫోన్: 9396910449
AJH-2233

గొప్ప అవకాశం
★ వరంగల్ నర్సంపేట్ రోడ్ మచ్చాపూర్ నుండి 8 నిముషాలు దూరంలో లక్ష్మీపురం ఫామ్ ల్యాండ్ 120 గజాలు 4,00,000/- అతి తక్కువ ధరకే ఫ్లాట్. సంప్రదించండి 9110773550
AJW-7661

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

HOUSE FOR SALE
★ KU 'X' Road Tata Motors Dream land ఫంక్షన్ ఎదురుగా, విశాల్ మార్ట్ Near అక్షర కాలని మెయిన్ రోడ్డుకు 200 చ।।గ।। లలో G+2 నూతనంగా నిర్మించబడుతున్న అన్ని వసతులు గల ఇండిపెండేంట్ ఇల్లు అమ్మబడును. సంప్రదించండి 9849007864.
AJW-237398

TOLET / COMMERCIAL
★ Wgl JPN Road, Beside Satya Hospital, Ground Floor @728 Sq.Ft, 1st, 2nd, 3rd floors @Each 948 Sq.ft. Total Building @3572 Sq.ft, Lift & Cellor Available. Suiatable for Showrooms/ Polyclinics / Corporate Offices, Etc., for Rent/Lease. Cell.No: 8977700780.
AJW-4109

TO - LET
★ #1-7-1589 శ్రీనివాసనగర్, కాళోజీ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 3rd floor 2BHK for family, Rent Rs. 6,500/- 24/7 Water & అన్ని వసతులు కలిగిన ఇల్లు కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి 9395561655
AJW-237328

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
9985411676

వరంగల్
9985406150
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9985418040

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

CHANGE OF NAME
★ I, GAJJELA SHYAM SUNDER (Old Name), H.No: 20-6-13/1, Kapuwada, Fort Warangal, Warangal, T.G., Have Changed my Name from GAJJELA SHYAM SUNDER to GAJJELA SHYAM SUNDAR (New Name), S/o. GAJJELA SARAIAH in all my Records
AJW-243306

CHANGE OF NAME
★ I, ADUPA CHANDER (Old Name), H.No: 24-3-85/B, New Millennium Bank Colony, Julaiwada, Hanumakonda, T.G., Have Changed my from ADUPA CHANDER to ADUPA PUNNAM CHANDER (New Name), S/o. ADUPA AGAIAH in all my Records
AJW-243306

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం. గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.7989775119
AJH-003309

ADMISSIOINS OPEN
★ GNM, B.SC NURSING, B.SC MLT, B.VOC(ALL), B.TECH, B.PHARM, DIPLMO-MLT, OA, OM, ANS, MIT, DIALYSIS, MPHA(M), INTER-MLT, MPHW(F), CS, A&T, PSTT. Cell.No : 9515137392.
AJW-237037

సైనసైటిస్ సతాయిస్తుందా !
★ నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్రదించండి డా।। పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సెల్ : 9959638214
AJW-7663

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

దేవుడి కన్నా మిన్న.. నాన్న!

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

తప్పటడుగుల వయస్సు నుంచి తడబడకుండా జీవితంలో నిలదొక్కుకునేలా ప్రోత్సాహించేది తండ్రే. పిల్లలు గెలిచినప్పుడు పది మందిలో ఆనందంగా చెప్పుకునేది.. ఓడినప్పుడు భుజం తట్టి గెలుస్తావులే.. అని గుండెకు హత్తుకునేది నాన్నే. ప్రపంచమంతా నీకు వ్యతిరేకంగా ఉన్నా.. నీ వెనకాల ఉండేది నాన్న ఒక్కడే. ఒకప్పుడు నాన్నంటే భయంతో కూడిన గౌరవం ఉండేది. మారుతున్న పరిస్థితుల్లో తండ్రి, పిల్లల మధ్య సాన్నిహిత్యం పెరుగుతోంది. స్నేహితుల్లా కలిసి పోతున్నారు. అమ్మాయిలైతే తండ్రి చాటు కూతుళ్లగా వెలుగొందుతున్నారు. తల్లి కంటే తండ్రితోనే ఎక్కువ విషయాలను షేర్ చేసుకుంటున్నారు. తండ్రులు కూడా పిల్లల మనోభావాలను అడిగి తెలుసుకుంటూ.. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. నేడు (జూన్ మూడో ఆదివారం) ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం.

నాన్నంటే ఒకప్పుడు భయంతో కూడిన గౌరవం. నాన్న వస్తున్నాడన్నా.. చూస్తున్నారన్నా.. ఒకరకమైన భయం. తెల్లవారుజామును పనుల కోసం బయటికి వెళ్లిన నాన్న.. రాత్రి ఏ టైమ్‌కు ఇంటికి వస్తారో.. ఏం తింటారో కూడా తెలియని పరిస్థితి. రాత్రింబవళ్లు కష్టపడి.. తన పిల్లలను ఉన్నతులను చేయాలనేదే నాన్న స్వార్థం. కానీ, నాన్న కష్టం ఆ వయస్సులో ఉన్న పిల్లలకు తెలిసేది కాదు. నాన్న మమ్మల్ని పట్టించుకోడు అని బాధపడేవారు. అప్పటి నాన్న త్యాగాలు, కన్నీళ్లు, కష్టాలు బయటకు తెలిసేవి కావు. అలాంటి నాన్న ఈ ఆధునిక ప్రపంచంలో మారిపోయాడు. చిన్న పిల్లలకు గురువుగా.. కొంచెం పెద్దయ్యాకా ఆ పిల్లలకు స్నేహితుడిగా.. వారికి పెళ్లయ్యాక మార్గదర్శిగా నాన్న మారిపోయాడు. జీవన ప్రయాణంలో ఎంత అలసి పోయినా పిల్లలతో కలిసి భోజనం చేయటం.. వారితో సినిమాలకు, టూర్లకు వెళ్లటం వరకు నాన్నలో మార్పు వచ్చింది. అంతేకాదు కొంతమంది తండ్రులు పిల్లల చదువులపై వారితోనే చర్చించటం, సలహాలు ఇవ్వటం చేస్తున్నారు. తన కలల రూపమైన పిల్లల కోసం నాన్న తనను తాను మార్చుకున్నాడు. పిల్లలు సమస్యలతో ఒంటరిగా బాధపడుతుంటే వారికి ఓదార్పుగా మారాడు. ఒకప్పటి గాంభీర్యాన్ని మమకారంగా మార్చుకుని నాన్న కరిగిపోవడం నేర్చుకున్నారు.

నేడు తండ్రుల దినోత్సవం

త్యాగానికి.. ఓర్పుకు మారుపేరుగా నిలిచిన తండ్రికి ఓ రోజు ఉంది. ప్రతి ఏటా జూన్ మూడో ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా తండ్రుల దినోత్సవాన్ని ఓ వేడుకలా జరుపుకుంటున్నారు. మాతృదినోత్సవం తరహాలోనే

నేడు ఫాదర్స్ డే

తండ్రుల రోజు కూడా ప్రతి ఇంట్లో జరుపుకుంటున్నారు. అప్పట్లో నాన్నంటే ఉండే భయం ఇప్పుడు స్నేహంలా మారింది. అప్పట్లో కనిపించే ఆరాధానభావం.. ఇప్పుడు స్ఫూర్తిదాయకంగా మారింది. అప్పట్లో ఏదైనా తప్పు చేస్తే .. మీ నాన్నకు చెపుతా అని బెదిరించేవాళ్లు.. ఇప్పుడు ప్రతి విషయాన్ని పిల్లలు తండ్రితో పంచుకుంటున్నారు. తప్పు చేస్తే నిజాయితీగా ఒప్పుకుంటున్నారు. ఇందుకు సమాజంలో వచ్చిన ఆధునిక సౌకర్యాలు, అక్షరాస్యత, టెక్నాలజీ, మనోవికాసం, ఆర్థిక స్థోమత తదితర కారణాలతో తండ్రి, పిల్లల మధ్యన ప్రేమానురాగాలు పెరిగి, అంతరం దూరమవుతున్నాయి. ఫాదర్స్ డే రోజున తండ్రికి పిల్లలు శుభాకాంక్షలు చెప్పటం, కేక్‌లు కట్ చేయటం చేస్తున్నారు. కొందరైతే ఏకంగా చిన్నచిన్న పార్టీలు ఏర్పాటు చేసుకుని తండ్రితో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు. చదువులు, ఉద్యోగం కోసం దూరంగా ఉన్న పిల్లలు తండ్రికి ఫోన్‌లో విషెష్ చెప్పటం.. వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లో స్టేటస్‌లు పెట్టడం వంటి వాటితో నాన్నపై ఉన్న ప్రేమను తెలియజేస్తున్నారు. మొత్తంగా కొందరు ఫాదర్స్ డే కూడా ఓ ముఖ్యమైన పండుగలా జరుపుకుంటున్నారు.

నాన్న కొట్టిన దెబ్బే జీవితాన్ని మార్చింది: మంత్రి సీతక్క

నాన్నే నాకు స్ఫూర్తే.. గురువు. ఆయన చదువుకోకపోయినప్పటికి, తన కూతురు చదువుకోవాలనే తన తపన నన్ను ఈ రోజు ఈ స్థాయికి చేర్చింది. మా అమ్మ, నాన్నలు ధనసరి సమ్మయ్య, సమ్మక్కలు నిరాక్ష్యరాస్యులే అయినప్పటికి నన్ను బాగా చదివించాలని కష్టపడ్డారు. నాలుగో తరగతిలో హాస్టల్‌కు వెళ్లకుంటే రబ్బర్ కర్రతో నాన్న కొట్టిన ఒక దెబ్బ నాజీవితాన్నే మార్చేసింది. నాన్న లక్ష్యం అర్థమయింది. ఇప్పటికి అడవిలో సంపదపైనే వారి జీవనాధారం. మా నాన్న తక్కువ మాట్లాడుతారు.. ఎక్కువ పని చేస్తారు. పదిమందికి సేవ చేయాలంటే చదువు ఉండాలని కోరుకునే వారు. ఆయన అడుగు జాడల్లోనే నడుస్తున్నా.. నాకు తొలి గురువు, స్ఫూర్తి, మార్గదర్శి అన్ని మా నాన్నే. ప్రతి ఆడపిల్లకు రియల్ హీరో నాన్ననే.

నాన్నే నాధైర్యం.. నా గురువు : ఎంపీ కడియం కావ్య

నాన్న నా ధైర్యం.. నా మార్గదర్శి. ఏదైనా సాధించాలనే పట్టుదల.. సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపించే తత్వాన్ని నాన్న నాకిచ్చిన బహుమతి. ముక్కుసూటిగా మాట్లాడే నాన్నంటే నాకు ఎంతో ఇష్టం. రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ మా ముగ్గురి చదువులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టేవారు. లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చిన నాన్న అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2004లో ఎన్నికల్లో ఓటమి తరువాత చాల కష్టాలు ఎదుర్కొన్నాం. ఎన్నో ఆటుపోట్లు వచ్చినా, మా వరకే రానిచ్చేవారు. వైద్య వృత్తి వదిలి రాజకీయాల్లోకి రావాలనే నా ఆసక్తిని గమనించి తండ్రి కొంత భయపడ్డారు. రాజకీయాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటుందా అనే ఆందోళన నాన్నలో ఉండే. కానీ, నాన్న ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో ఎంపీగా గెలిచి.. ప్రజా సేవలో ఉంటున్నా. తండ్రికి వారసురాలిగా.. నాన్న చూపించిన మార్గంలోనే నా రాజకీయ జీవితం ఉంటుంది.

నాన్నే స్ఫూర్తి.. ఆయన మాటే వేదం : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

మాది తొర్రూరు మండలం మాటేడు. ఆర్థికంగా ఉన్న కుటుంబమే కావటంతో మాకు పెద్దగా కష్టాలేం లేవు. మా నాన్న నరేందర్‌రెడ్డి మమ్మల్ని కష్టాలు లేకుండానే పెంచారు. రాజకీయాలపై ఆసక్తితో వరంగల్ నగరానికి వచ్చి స్థిరపడినప్పటికీ, నాలో ఉన్న రాజకీయ ఆసక్తిని ప్రోత్సాహించారే తప్ప.. ఎప్పుడూ రాజకీయాలు వద్దనలేదు. చిన్నతనంలో నాన్న పాత్ర అర్థం కాలేదు. కష్టాలుంటే తన మనస్సులో దాచుకుని, ఆనందాలను మాత్రమే పంచే గొప్ప వ్యక్తి నాన్న. పది మందికి సహాయం చేయాలనే నాన్న తాపత్రాయమే నాకు స్ఫూర్తి. మేం ఇద్దరం అన్నదమ్ములం.. ఇప్పటికి కూడా మా నాన్న ఇచ్చిన ఆస్తులు పంచుకోలేదు.. మేం వేరుగా కూడా లేము. ప్రతి తండ్రీ తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారు. కానీ, అవి బయటకు కనిపించవు.

ప్రతి ఆడపిల్లకు రియల్ హీరో నాన్నే: సత్యశారద, వరంగల్ జిల్లా కలెక్టర్

ప్రతి ఆడపిల్లకు మొదటి హీరో, రియల్ హీరో నాన్ననే. ప్రతిక్షణం ఆడపిల్లను కంటికి రెప్పలా చూసుకునేది నాన్నే. ప్రతి అమ్మాయి జీవితంలో నాన్న వెన్నుముకే. మాది హైదరాబాద్.. నాన్న శేషగిరిరావు చిన్నతనం నుంచే నన్ను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంతో శ్రమ పడ్డారు. బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉండాలని, ఉద్యోగంతో పాటు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యాన్ని నేర్పారు. నాన్న ప్రోత్సాహం.. పట్టుదలతో నేను ఈ స్థాయికి వచ్చాను. నాన్నతో పాటు మా మామయ్య భూలోక్ కూడా తండ్రిలా నన్ను ప్రోత్సాహించారు. నాన్నే స్ఫూర్తి.. నాన్నే మార్గదర్శి.



దేవుడి కన్నా మిన్న.. నాన్న!

త్యాగం ఆయన గుణం.. శ్రమ ఆయన నైజం..

- ఆధునిక కాలానికి అనుగుణంగా మారుతున్న పాత్ర
- పిల్లల భవిష్యత్తుకు వెన్నెముక.. సూపర్‌హీరో

నేడు ఫాదర్స్ డే





నేడు తండ్రుల దినోత్సవం

త్యాగానికి.. ఓర్పుకు మారుపేరుగా నిలిచిన తండ్రికి ఓ రోజు ఉంది. ప్రతి ఏటా జూన్ మూడో ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా తండ్రుల దినోత్సవాన్ని ఓ వేడుకలా జరుపుకుంటున్నారు. మాతృదినోత్సవం తరహాలోనే తండ్రుల రోజు కూడా ప్రతి ఇంట్లో జరుపుకుంటున్నారు. అప్పట్లో నాన్నంటే ఉండే భయం ఇప్పుడు స్నేహంలా మారింది. అప్పట్లో కనిపించే ఆరాధానబావం.. ఇప్పుడు స్ఫూర్తిదాయకంగా మారింది. అప్పట్లో ఏదైనా తప్పు చేస్తే .. మీ నాన్నకు చెపుతా అని బెదిరించేవాళ్లు.. ఇప్పుడు ప్రతి విషయాన్ని పిల్లలు తండ్రితో పంచుకుంటున్నారు. తప్పు చేస్తే నిజాయితీగా ఒప్పుకుంటున్నారు. ఇందుకు సమాజంలో వచ్చిన ఆధునీక సౌకర్యాలు, అక్షరాస్యత, టెక్నాలెజీ, మనోవికాసం, ఆర్థిక స్థోమత తదితర కారణాలతో తండ్రి, పిల్లల మధ్యన ప్రేమానురాగాలు పెరిగి, అంతరం దూరమవుతున్నాయి. ఫాదర్స్ డే రోజున తండ్రికి పిల్లలు శుభాకాంక్షలు చెప్పటం, కేక్‌లు కట్ చేయటం చేస్తున్నారు. కొందరైతే ఏకంగా చిన్న చిన్న పార్టీలు ఏర్పాటు చేసుకుని తండ్రితో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు. చదువులు, ఉద్యోగం కోసం దూరంగా ఉన్న పిల్లలు తండ్రికి ఫోన్‌లో విషెష్ చెప్పటం.. వాట్సాప్, ఫేస్‌బుక్‌లల్లో స్టేటస్‌లు పెట్టడం వంటి వాటితో నాన్నపై ఉన్న ప్రేమను తెలియజేస్తున్నారు. మొత్తంగా కొందరు ఫాదర్స్ డే కూడా ఓ ముఖ్యమైన పండుగలా జరుపుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

తప్పటడుగుల వయస్సు నుంచి తడబడకుండా జీవితంలో నిలదొక్కుకునేలా ప్రొత్సాహించేది తండ్రే. పిల్లలు గెలిచినప్పుడు పదిమందిలో ఆనందంగా చెప్పుకునేది.. ఓడినప్పుడు భుజం తట్టి గెలుస్తావులే.. అని గుండెకు హత్తుకునేది నాన్నే. ప్రపంచమంతా నీకు వ్యతిరేకంగా ఉన్నా.. నీ వెనకాల ఉండేది నాన్న ఒక్కడే. ఒకప్పుడు నాన్నంటే భయంతో కూడిన గౌరవం ఉండేది. మారుతున్న పరిస్థితుల్లో తండ్రి, పిల్లల మధ్య సాన్నిహిత్యం పెరుగుతోంది. స్నేహితుల్లా కలిసిపోతున్నారు. అమ్మాయిలైతే తండ్రి చాటు కూతుళ్లగా వెలుగొందుతున్నారు. తల్లి కంటే తండ్రితోనే ఎక్కువ విషయాలను షేర్ చేసుకుంటున్నారు. తండ్రులు కూడా పిల్లల మనోభావాలను అడిగి తెలుసుకుంటూ.. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. నేడు (జూన్ మూడో ఆదివారం) ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం....

నాన్నంటే ఒక్కప్పుడు భయంతో కూడిన గౌరవం. నాన్న వస్తున్నాడన్నా.. చూస్తున్నారన్నా.. ఒకరకమైన భయం. తెల్లవారు జామును పనుల కోసం బయటికి వెళ్లిన నాన్న.. రాత్రి ఏ టైమ్‌కు ఇంటికి వస్తారో.. ఏం తింటారో కూడా తెలియని పరిస్థితి. రాత్రింబవళ్లు కష్టపడి.. తన పిల్లలను ఉన్నతులను చేయాలనేదే నాన్న స్వార్థం. కానీ, నాన్న కష్టం ఆ వయస్సులో ఉన్న పిల్లలకు తెలిసేది కాదు. నాన్న మమ్మల్ని పట్టించుకోడు అని బాధపడేవారు. అప్పటి నాన్న త్యాగాలు, కన్నీళ్లు, కష్టాలు బయటకు తెలిసేవి కావు. అలాంటి నాన్న ఈ ఆధునిక ప్రపంచంలో మారిపోయాడు. చిన్న పిల్లలకు గురువుగా.. కొంచెం పెద్దయ్యాకా ఆ పిల్లలకు స్నేహితుడిగా.. వారికి పెళ్లయ్యాక మార్గదర్శిగా నాన్న మారిపోయాడు. జీవన ప్రయానంలో ఎంత అలసి పోయినా పిల్లలతో కలిసి భోజనం చేయటం.. వారితో సినిమాలకు, టూర్లకు వెళ్లటం వరకు నాన్నలో మార్పు వచ్చింది. అంతేకాదు కొంతమంది తండ్రులు పిల్లల చదువులపై వారితోనే చర్చించటం, సలహాలు ఇవ్వటం చేస్తున్నారు. తన కలల రూపమైన పిల్లల కోసం నాన్న తనను తాను మార్చుకున్నాడు. పిల్లలు సమస్యలతో ఒంటరిగా బాధపడుతుంటే వారికి ఓదార్పుగా మారాడు. ఒకప్పటి గాంభీర్యాన్ని మమకారంగా మార్చుకుని నాన్న కరిగిపోవడం నేర్చుకున్నారు.

నాన్న కొట్టిన దెబ్బే జీవితాన్ని మార్చింది



నాన్నే నాకు స్ఫూర్తి.. గురువు. ఆయన చదువుకోకపోయినప్పటికి, తన కూతురు చదువుకోవాలనే తన తపన నన్ను ఈ రోజు ఈ స్థాయికి చేర్చింది. మా అమ్మ, నాన్నలు ధనసరి సమ్మయ్య, సమ్మక్కలు నిరాక్ష్యరాస్యులే అయినప్పటికి నన్ను బాగా చదివించాలని కష్ట పడ్డారు. నాలుగో తరగతిలో హస్టల్‌కు వెళ్ల కుంటే రబ్బర్ కర్రతో నాన్న కొట్టిన ఒక దెబ్బ నాజీవితాన్నే మార్చేసింది. నాన్న లక్ష్యం అర్థమయింది. ఇప్పటికి అడవిలో సంపదపైనే వారి జీవనాధారం. మా నాన్న తక్కువ మాట్లాడుతారు.. ఎక్కువ పని చేస్తారు. పదిమందికి సేవ చేయాలంటే చదువు ఉండాలని కోరుకునే వారు. ఆయన అడుగు జాడల్లోనే నడుస్తున్నా.. నాకు తొలి గురువు, స్ఫూర్తి, మార్గదర్శి అన్ని మా నాన్నే. ప్రతి ఆడపిల్లకు రియల్ హీరో నాన్ననే.

\- మంత్రి సీతక్క

నాన్నే స్ఫూర్తి.. ఆయన మాటే వేదం



మాది తొర్రూరు మండలం మాటేడు. ఆర్థికంగా ఉన్న కుటుంబమే కావటంతో మాకు పెద్దగా కష్టాలేం లేవు. మా నాన్న నరేందర్ రెడ్డి మమ్మల్ని కష్టాలు లేకుండానే పెంచారు. రాజకీయాలపై ఆసక్తితో వరంగల్ నగరానికి వచ్చి స్థిరపడినప్పటికీ, నాలో ఉన్న రాజకీయ ఆసక్తిని ప్రొత్సాహించారే తప్ప.. ఎప్పుడూ రాజకీయాలు వద్దనలేదు. చిన్నతనంలో నాన్న పాత్ర అర్థం కాలేదు. కష్టాలుంటే తన మనస్సులో దాచుకుని, ఆనందాలను మాత్రమే పంచే గొప్ప వ్యక్తి నాన్న. పది మందికి సహయం చేయాలనే నాన్న తాపత్రాయమే నాకు స్ఫూర్తి. మేం ఇద్దరం అన్నదమ్ములం.. ఇప్పటికి కూడా మా నాన్న ఇచ్చిన ఆస్తులు పంచుకోలేదు.. మేం వేరుగా కూడా లేము. ప్రతి తండ్రీ తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారు. కానీ, అవి బయటకు కనిపించవు.

\- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నాన్నే నాధైర్యం.. నా గురువు



నాన్న నా ధైర్యం.. నా మార్గదర్శి. ఏదైనా సాధించాలనే పట్టుదల.. సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపించే తత్వాన్ని నాన్న నాకిచ్చిన బహుమతి. ముక్కుసూటిగా మాట్లాడే నాన్నంటే నాకు ఎంతో ఇష్టం. రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ మా ముగ్గురి చదువులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టేవారు. లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చిన నాన్న అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2004లో ఎన్నికల్లో ఓటమి తరువాత చాల కష్టాలు ఎదుర్కొన్నాం. ఎన్నో ఆటుపోట్లు వచ్చినా, మా వరకే రానిచ్చేవారు. వైద్య వృత్తి వదిలి రాజకీయాల్లోకి రావాలనే నా ఆసక్తిని గమనించి తండ్రి కొంత భయపడ్డారు. రాజకీయాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటుందా అనే ఆందోళన నాన్నలో ఉండే. కానీ, నాన్న ప్రొత్సాహం, మార్గదర్శకత్వంలో ఎంపీగా గెలిచి.. ప్రజా సేవలో ఉంటున్నా. తండ్రికి వారసురాలిగా.. నాన్న చూపించిన మార్గంలోనే నా రాజకీయ జీవితం ఉంటుంది.

\- ఎంపీ కడియం కావ్య

ప్రతి ఆడపిల్లకు రియల్ హీరో నాన్నే



ప్రతి ఆడపిల్లకు మొదటి హీరో, రియల్ హీరో నాన్ననే. ప్రతిక్షణం ఆడపిల్లను కంటికి రెప్పలా చూసుకునేది నాన్నే. ప్రతి అమ్మాయి జీవితంలో నాన్న వెన్నుముకే. మాది హైదరాబాద్.. నాన్న శేషగిరిరావు చిన్నతనం నుంచే నన్ను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంతో శ్రమ పడ్డారు. బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉండాలని, ఉద్యోగంతో పాటు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యాన్ని నేర్పారు. నాన్న ప్రొత్సాహం.. పట్టుదలతో నేను ఈ స్థాయికి వచ్చాను. నాన్నతో పాటు మా మామయ్య భూలోక్ కూడా తండ్రిలా నన్ను ప్రొత్సాహించారు. నాన్నే స్ఫూర్తి.. నాన్నే మార్గదర్శి.

\- సత్యశారద, వరంగల్ జిల్లా కలెక్టర్

మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి..

- వామపక్షాలు, ప్రజాంసఘాలు డిమాండ్
- ఆపరేషన్ కగార్ వ్యతిరేకంగా నినాదాలు
- ర్యాలీకి సమాయత్తం అవుతుండగా అడ్డుకున్న పోలీసులు

గిర్మాజీపేట(వరంగల్), జూన్14 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఎన్‌కౌంటర్‌ల పేరుతో ఆదివాసీలు, మావోయిస్టులను కాల్చిచంపడం హేయమంటూ కేంద్ర ప్రభుత్వం తీరును నాయకులు దుయ్యబట్టాయి. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలంటూ రాజకీయ పార్టీలు, వామపక్షాలు, ప్రజాసంఘాలు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం వరంగల్ నగరంలోని హెడ్‌పోస్టాఫీసు సెంటర్‌లో సీపీఐ, ఎంసీపీ(ఐ), న్యూడెమోక్రసీ, పౌరహక్కుల సంఘం, తెలంగాణ ప్రజాఫ్రంట్, భారత్ బచావో, రైతుకూలీ సంఘం నాయకులు ర్యాలీకి సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో ఇంతేజార్ గంజ్ సీఐ షుకూర్ ఆధ్వర్యంలో పోలీసులు ఎంసీపీఐ కార్యాలయానికి చేరుకుని ర్యాలీకి అనుమతి లేదంటూ కార్యాలయం ఎదుట పోలీసులను మోహరించారు. దీంతో ఎంసీపీ(ఐ) జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్ ఆవరణలోనే న్యూడెమోక్రసీ వరంగల్ నగర కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన వామపక్షాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా సమావేశమయ్యారు. మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం జరుగుతోందంటూ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ.. శాంతిచర్చలకు సిద్ధమంటూ మావోయిస్టులు పలుమార్లు ప్రకటించినా మోదీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు, ఆదివాసీలను ఎన్‌కౌంటర్‌ల పేరుతో కాల్చిచంపుతున్నదని ఆరోపించారు. వామపక్షాల నాయకులు పెద్దారపు రమేష్, రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, యాదగిరి, ప్రజాసంఘాల నాయకులు రమేష్ చందర్, జనగామ కుమారస్వామి, ప్రవీణ్, జన్ను కుమారస్వామిలు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, ఆదివాసీలను ఎన్‌కౌంటర్‌ల పేరుతో కాల్చిచంపుతున్నారని ఆరోపించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతిచర్చలు జరుపాలంటూ వారు నినాదాలు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నగర కార్యదర్శి బాషుమియా, ఎంసీపీ(ఐ) నగర కార్యదర్శి జగదీశ్వర్, న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు, మోడెం మల్లేషం, రాజేందర్, భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ఓంబ్రహ్మం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు ప్రసాద్, అరుణోదయ నాయకులు పాల్, ఐలయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



ఎంసిపి(ఐ) జిల్లా కార్యాలయం ఆవరణలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేక సభలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి



ఎంసిపి(ఐ) జిల్లా కార్యాలయం బయట పోలీసుల మోహరింపు

ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

ఎంసీపీఐ(ఐ) జిల్లా కార్యాలయం ఆవరణలో ఆపరేషన్ కగార్ వ్యతిరేక సమావేశం ముగిసిన అనంతరం వామపక్షాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు ర్యాలీకి కోసం బయలుదేరారు. అప్పటికే కార్యాలయం బయట మోహరించిన ఉన్న పోలీసులు.. ర్యాలీకి బయలుదేరిన వారిని నిలువరించారు. అయితే రోడ్డువరకు మాత్రమే ర్యాలీగా వెళతామంటూ వారు పట్టుపట్టగా పోలీసులు వద్దన్నారు.

అదే సమయంలో అక్కడికి వచ్చిన వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ ప్రజాసంఘాల నాయకులతో మాట్లాడి ర్యాలీకి అనుమతి లేదని, సహకరించాలంటూ నాయకులను అడ్డుకోవడంతో ర్యాలీ నిలిపివేశారు.

శుభ కార్యాలకు బ్రేక్..

జూలై 26 నుంచి మళ్లీ ముహుర్తాలు

వెంకటాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గురు మూఢమి మొదలుకావడంతో శుభకార్యాలకు బ్రేక్ పడింది. ఆ తర్వాత ఆషాడ మాసం రానునండంతో జూలై 25 వరకు ఎలాంటి ముహుర్తాలు లేవు. ఈ ఏడాది సంక్రాంతి తర్వాత నుంచి జూన్ మొదటి వారం వరకు పెద్ద సంఖ్యలో వివాహాలు, ఇతర శుభకార్యాలు జరిగాయి. ప్రస్తుతం గురుమూఢమి, ఆషాడం కారణంగా ముహూర్తాలు ఉండవు. ఆ తర్వాత జూలై 26 నుంచి శ్రావణమాసం మొదలుకానుండడంతో వివాహాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలు, ఇతర శుభకార్యాలకు మంచి ముహూర్తాలు ఉంటాయని వెంకటాపూర్ శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ ప్రధానఅర్చకులు ముడుంబై రఘునాధచార్యులు తెలిపారు. ఈఏడాది శ్రావణమాసం తర్వాత అక్టోబరులో ముహూర్తాలు ఉన్నాయనిపేర్కొన్నారు. జూలైలో 26, 30, 31, తేదీల్లో, ఆగస్టులో 1, 3, 5, 6, 7, 8, 9, 10, 12, 13, 14, 17, సెప్టెంబరులో 23, 24, 26, 27, 28, అక్టోబరులో 1, 2, 3, 4, 7, 8, 10, 11, 12, 15, 17 ,22, 23, 24, 26, 28 ,29, 30, 31, నవంబరులో 1, 2, 4, 7, 12, 13, 14, 15, 22, 23, 25, 26, 27వ తేదీల్లోముహూర్తాలుఉన్నట్లు ఆయన చెప్పారు.



భద్రకాళి చెరువు పనులను పరిశీలిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ శ్రేణులు

పూడికతీత పనుల్లో కమీషన్ల దందా

- ఎమ్మెల్యే, మంత్రుల కోసం పనుల ఆలస్యం
- లెక్కలు తేలేవరకు బిల్లులు చెల్లించొద్దు..
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

హనుమకొండ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): భద్రకాళి చెరువు పూడికతీత పనులు మంత్రులు, ఎమ్మెల్యేల కమీషన్‌ల కోసమే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఆరోపించారు. శనివారం హనుమకొండలోని భద్రకాళి చెరువును బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వినయభాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తవ్వకాల పనుల్లో పారదర్శకత కరువైందని, టెండర్లలో గోల్‌మాల్ చేశారని వినయభాస్కర్ ఆరోపించారు. భద్రకాళి చెరువు నీటిని నవంబరు నెలలో ఖాళీ చేస్తే.. మార్చినెల వరకు టెండర్లు పిలవకపోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. భద్రకాళి చెరువులో ఇరిగేషన్, కుడా అధికారుల బినామీలకే పనులు అప్పగించి కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. భద్రకాళి చెరువు పనులు 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఐల్యాండ్‌ల పేరుతో చెరువు విస్తీర్ణం తగ్గించారని ఆరోపించారు. సుందరీకరణ మొదలుకొని మత్తడి నిర్మాణపు పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. అర్హత లేని కాంట్రాక్టర్‌కు కుడా అధికారులు పనులను కమీషన్ పద్ధతిలో అప్పగించారని ఆరోపించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల లెక్కలు పూర్తిచేసిన తర్వాతనే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని, పనులు పూర్తి కాకుండా బిల్లులు ఇవ్వొద్దని సూచించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టానికి వ్యతిరేకంగా చెరువుల్లో ఐలాండ్‌లు నిర్మిస్తున్నారని, వాటి నిర్మాణంలో అవినీతికి పాల్పడుతున్నారని వినయ్‌భాస్కర్ ఆరోపించారు. పూడికతీత జరిగిన ప్రదేశంలో నీరు నిలిచి ఒక బాలుడు చనిపోవడం బాధాకరమన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవినీతిపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులపై రౌడీలు, గుండాలతో దాడులకు దిగుతున్నారని అన్నారు. దాడులకు పాల్పడితే భయపడేది లేదని అన్నారు. పనులు అంచనా వేయకుండా చేయని పనులకు కాంట్రాక్టర్‌కు బిల్లులు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు చొరవ చూపిస్తే సహించేది లేదని వినయ్‌భాస్కర్ హెచ్చరించారు. భద్రకాళి చెరువుపై ఆధారపడిన 800 మత్స్యకారుల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయారని, వారికి ప్రభుత్వం తరపున భృతిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సరిగమలే ప్రాణంగా..



సినీ సంగీత జగత్తులో చక్రిది ప్రత్యేక స్థానం

- వెన్నెల్లో ఓలలాడించే స్వరమాధుర్యం ఆయన సొంతం
- ఎన్నో పాటలకు హిట్ బాణీలను ఇచ్చిన సంగీతకారుడు
- చిన్నవయసులోనే లోకాన్ని వీడిన అద్భుత సృజనశీలి
- సేవా కార్యక్రమాలతో తనదైన ముద్ర
- నేడు జయంతి

హనుమకొండ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : వెన్నెల్లో హాయ్ హాయ్.. మల్లెల్లో హాయ్ హాయ్.. అంటూ సంగీత ప్రియులను ఓలలాడించిన చక్రి.. మ్యూజిక్ డైరెక్టర్‌గా కుర్రకారును కిర్రెక్కించే బాణీలతో ఉర్రూతలూగించారు. సరిగమలతో సావాసం చేస్తూ పదనిసలతో పరుగులు తీయించారు. యువత కదంతొక్కేలా సాగిన ఆయన స్వరవిన్యాసాలు సినీ సంగీత ప్రపంచంలో ఒక కొత్త ట్రెండ్‌ను సృష్టించాయి. పిన్నవయసులోనే కన్నుమూసిన చక్రి కట్టిన బాణీలు ఈ నాటికి చిరస్మరణీయం. కేవలం సంగీత దర్శకుడిగానే కాదు.. గాయకుడిగా, రచయితగా, నటుడిగా కూడా అలరించారు. నేడు (జూన్ 15) చక్రి జయంతి. ఈ సందర్భంగా ఆయన పాటల ప్రస్థానంపై ప్రత్యేక కథనం.

చక్రి అసలు పేరు చక్రధర్. 1974 జూన్ 15న మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లిలో జన్మించారు. ఉపాధ్యాయుడైన చక్రి తండ్రి వెంకటనారాయణ కూడా కళాకారుడే. ఆయన బుర్రకథలు స్వయంగా రాసుకొని ప్రదర్శించేవారు. చక్రి తల్లి విద్యావతి గాయని. చక్రికి సంగీత జ్ఞానం అబ్బడానికి తల్లిదండ్రులే కారణం. చిన్నప్పటి నుంచి చక్రి బాగా పాడేవారు. కొడుకు మనోభీష్టాన్ని గౌరవించి తల్లిదండ్రులు కూడా ఎంతగానో ప్రోత్సహించారు. కంబాలపల్లిలో పదో తరగతి వరకు చదువుకున్న చక్రి.. అక్కడే ఫ్లూట్ నేర్చుకున్నారు. ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకు మహబూబాబాద్‌లో చదువుతూ వయోలిన్, కర్నాటక సంగీతంలో కూడా శిక్షణ పొందారు. అప్పట్లో మహబూబాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ కార్యక్రమాలు జరిగినా చక్రి సంగీత విభావరి ఉండాల్సిందే. చక్రి ప్రతిభను గమనించిన స్నేహితులు ఒత్తిడి చేయడంతో సినీ సంగీత జగత్తులో తన సత్తా చాటడానికి హైదరాబాద్ బస్సెక్కాడు.

సంగీత దర్శకుడిగా..

హైదరాబాద్‌లో ఆయనకు అవకాశాలు అంత సులభంగా రాలేదు. పండు వెన్నెల పేరుతో మ్యూజిక్ ఆల్బమ్ చేశారు. అలా మూడేళ్లలో 30 మ్యూజిక్ ఆల్బమ్స్ చేశారు. చక్రి జీవితాన్ని మలుపు తిప్పింది చిరునవ్వు మ్యూజిక్ ఆల్బమ్. చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకొని సనా ఆడియో కోరిక మేరకు తానే స్వయంగా రాసి, స్వరపరిచిన 8 పాటలతో రూపొందించిన చిరునవ్వు ఆల్బమ్ చిరంజీవిని ఎంతో ఆకట్టుకున్నది. ఆల్బమ్ క్లిక్ కావడంతో చక్రికి సినిమా అవకాశాలు రావడం మొదలైంది. పూరీ జగన్నాథ్ బాచి చిత్రంతో మ్యూజిక్ డైరెక్టర్‌గా చక్రి సినీ సంగీత ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత పూరీ దర్శకత్వం వహించిన అనేక చిత్రాలకు చక్రి మ్యూజిక్ ఇచ్చారు. 85 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. ఇడియట్, అమ్మ నాన్న తమిళ అమ్మాయి, సత్యం, శివమణి, దేశముదురు, గోపి గోపికా గోదారి, నేనింతే, మస్కా, సరదాగా కాసేపు, చక్రం, ఆంధ్రావాలా, ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, భగీరథ, ఢీ, చిత్రాలకు చక్రి సంగీత సారథ్యం వహించారు. పలు హిట్ సాంగ్స్ అందించారు. కొత్త గాయనీ గాయకులను టాలీవుడ్‌కు పరిచయం చేశారు. అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని చక్రి సద్వినియోగం చేసుకున్నారు. చక్రి ట్యూన్స్‌లో మహత్తు తెలిశాక స్టార్ హీరోలు సైతం ఆయన సంగీతంపై ఆసక్తి చూపారు. తన వద్దకు వచ్చిన ప్రతీ సినిమాను కొత్తగా భావించి చక్రి బాణీలు కట్టారు. ఆదే ఆయనను అనతి కాలంలో అందరిలోకి ప్రత్యేకంగా నిలిపింది.

చక్రి చివరి శ్వాస విడిచే వరకు పూరీ జగన్నాథ్‌నే దైవంగా భావించారు. వీరిద్దరి క్యాంబినేషన్‌లో వచ్చిన సినిమాలన్నీ దాదాపు మ్యూజికల్‌గా హిట్టయ్యాయి. గాయకుడిగా కూడా దాదాపు 150 పాటలు పాడారు. సత్యం సినిమా కోసం ఆయన పాడిన ఓ మగువా నీతో స్నేహం కోసం... పాటకు గాయకుడిగా ఫిలింఫేర్ అవార్డు వచ్చింది. సింహకి సంగీత దర్శకుడిగా నంది అవార్డు అందుకున్నారు. ఎవడైతే నాకేంటి, రంగ ది దొంగ తదితర చిత్రాల్లో నటించారు. గుండెపోటు రావడంతో 2014 డిసెంబర్ 15న చక్రి చిన్న వయసులోనే తుదిశ్వాస విడిచారు.

రక్తదాన శిబిరం

చక్రి, ఆయన తండ్రి జిల్లా వెంకటనారాయణ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మహబూబాబాద్ తొర్రూరు బస్‌స్టాండ్‌కు ఎదురుగా గల డాక్టర్ పండరీనాథ్ కాంప్లెక్సులో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. సనాతన సుశృత ఫౌండేషన్, సుశృత హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తక్కెళ్లపల్లి సంధ్యారాణి, ఎంఎల్‌సీ రవీందర్‌రావు హాజరవుతున్నారు. జిల్లా వాణిదేవి, కాశెట్టి లక్ష్మణ్‌జీ, సనాత సుశృత ఫౌండేషన్ హాస్పిటల్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రక్తదాన శిబిరం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుంది. వివరాలకు 9515452856, లేదా 8019268103లో సంప్రదించాల్సిందిగా రక్తదాన శిబిర నిర్వాహకులు తెలిపారు.

జగమంత కుటుంబం

చక్రం సినిమాకు సంగీతం అందించడంతో పాటు అందులోని జగమంత కుటుంబం నాది పాటను చక్రి పాడిన తీరు అత్యద్భుతం. సిరివెన్నెల సీతారామశాస్త్రి రాసిన ఈ పాటను స్వరపరిచిన చక్రికి అప్పట్లో సంగీత ప్రియులు విశేషంగా ప్రశంసల వర్షం కురిపించారు. చక్రి మానవతావాది. తాను పుట్టి పెరిగిన కంబాలపల్లిలో తరుచూ పలు స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండేవారు. భౌతికంగా చక్రి లేకపోయినా ఆయన స్మృత్యర్థం స్నేహితులు ఆయన జయంతి రోజున ఏదో కార్యక్రమాన్ని ఇప్పటికీ చేపడుతున్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి



బొత్తత తండాలో మాట్లాడుతున్న హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

పెద్దవంగర, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మోత్యతండా, టీక్యా తండా, బొత్తలతండాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాల్గొని తండాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ విడతల వారీగా అర్హులైన పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందిస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సర్కారుపై ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని వాటిని తిప్పికొట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరస్తున్నారన్నారు. మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జాటోత్ నెహ్రూనాయక్, నెమురుగొమ్ముల ప్రవీణ్‌రావు, సీతిరామ్, శ్రీనివాస్, గోపాల్, కుమారస్వామి, జానీ, రవి, వెంకన్న, రవీందర్‌రెడ్డి, ఉపేందర్, వేణు, సైదులు, హరికృష్ణ, సతీష్, సంపత్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ ఇళ్లు

శాసన సభ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నర్సింహులపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైనా ప్రతీ ఒక్కరికీ ఇళ్లు వస్తాయని శాసన సభ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం పెద్దనాగారం, గోపతండాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నెరవేరిందని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలు వెనుక పడ్డాయన్నారు. పెద్దనాగారంలో సైడ్ డ్రైనేజ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రానున్న రోజుల్లో విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామన్నారు. తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, హౌసింగ్ ఏఈ సుగుణాకర్, ఆర్ఐ అఖిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నేత సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శేరి రామకృష్ణ రాజేందర్, సోమలింగం, అశోక్‌రెడ్డి, అలువాల శ్రీనివాస్, కాస యాకయ్య, చల్ల మధు పాల్గొన్నారు.



గోపతండాలో ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన చేస్తున్న రాంచంద్రునాయక్

కంటికి రెప్పలా కాపాడుకుంటా

● దంతాలపల్లి : డోర్నకల్ నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ సంక్షేమ పథకాలను సకాలంలో లబ్ధిదారులు అందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. పెద్దముప్పారంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి, డోర్నకల్, మరిపెడ, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగుడూరు, సిరోల్ మండలానికి త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు శ్రీకారం చుడుతానన్నారు. తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వివేక్‌రాం, ఎంపీవో మహ్మద్ అప్సరపాష, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, నాయకులు నవీన్‌రెడ్డి, బాలాజీ, మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, నారాయణ గౌడ్, కొమురెల్లి, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇది ఆరంభం మాత్రమే

● మరిపెడ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కేవలం ఆరంభం మాత్రమేనని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ స్పష్టం చేశారు. వెంకట్యాతండా జీపీ, లక్ష్మా తండా జీపీ, మునిసిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేశారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లుకాక, అదనంగా మరో వెయ్యి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పారదర్శంగా అమలవుతుందని, లంచాలకు ఎక్కడ అస్కారం లేదన్నారు. ఒక వేళ లంచం ఎవరైనా అడిగితే వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, జిల్లా నాయకులు నూకల అభినవ్‌రెడ్డి, వంటికొమ్ము యుగేంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లీ రఘువీరారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, పానుగోతు రాంలాల్, కాలం రవీందర్‌రెడ్డి, గాదగాని నరేష్, కొండెం దశరథం, తొట్టి గౌతమ్, మల్లికంటి రాజు, అనిల్‌నాయక్, షేక్ తాజుద్దీన్, ఎల్లయ్య, రాజేష్‌నాయక్, రాంలాల్ పాల్గొన్నారు.

19న స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికలు

గూడూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 19న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కోసం సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జె.రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం విద్యార్థులకు స్పోర్ట్స్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో ఈనెల 15 వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని చెప్పారు. 1 మే 2016 నుంచి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఎంపిక పోటీలకు హాజరు కావాలని చెప్పారు.

రేపు కురవికి మధుయాష్కి గౌడ్ రాక

● కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వీరన్న

మహబూబాబాద్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కురవికి ఈ నెల 16వ తేదన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి రానున్నట్లు కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం 7 గంటలకు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు.



అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారికి వినతిపత్రాన్ని అందిస్తున్న డోలి సత్యనారాయణ

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

● తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్ డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : స్వరాష్ట్రం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడి తెలంగాణను సాధించిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని నాటి తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్, ప్రస్తుత తెలంగాణ జన సమితి (టీజేఎస్) జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారికి శనివారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డోలి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు అనేక త్యాగాలు చేశారని, స్వరాష్ట్రం కోసం పోరాటాలు చేసి జైలు జీవితం గడిపారని చెప్పారు. ఎమ్మెల్సీ కోదండరాం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, పెన్షన్ మంజూరు చేయడంతో పాటు హెల్త్ కార్డులను జారీ చేయాలని కోరారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఎమ్డీ. వాహేద్, వై. కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

తొర్రూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కక్షిదారులు క్షణికావేశాల్లో తీసుకున్న నిర్ణయాలతో అయిన కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని మండల లీగల్ సర్వీస్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్ అన్నారు. శనివారం తొర్రూరు కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌లలో సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ రాజీ కేసులు 43, క్రిమినల్ జరిమానా విధించిన కేసులు 185, సివిల్ కేసులు 4, పెట్టి కేసులు 339, ఎక్సైజ్ కేసులు 7, సైబర్ క్రైమ్ కేసులు 10, మొత్తం 588 కేసులు పరిష్కరించగా రూ.20,05,787 జరిమానా విధించినట్లు తెలిపారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌లు ప్రజా న్యాయ పీఠాలు అన్నారు. ఏపీపీ రేవతీ దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముకుందరావు, జనరల్ సెక్రెటరీ అశోక్, ఉపాధ్యక్షుడు గణపురం రామకృష్ణ, లోక్ అదాలత్ సభ్యులు జెల్ల భాస్కర్, వెంకన్న, ఐలోని, మహేష్, తొర్రూరు పరిధిలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



కేసులను పరిష్కరిస్తున్న జడ్జి ధీరజ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మోతీలాల్‌నాయక్

మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి

● బీజేపీ జిల్లా ప్రబారి మోతిలాల్‌నాయక్

డోర్నకల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బీజేపీ జిల్లా ప్రబారి వాంకుడోతు మోతిలాల్‌నాయక్ అన్నారు. ప్రధానిగా మోదీ మూడోసారి పదవీచేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశలో ఆయన మాటాడారు. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రపంచంలోనే నాల్గవ స్థానానికి భారతదేశం చేరుకుందన్నారు. ప్రధానిగా మోదీ నాయకత్వంలో దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తుందని, దేశంలో పెట్రేగిపోతున్న తీవ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేశారని చెప్పారు. ప్రపంచ దేశాలలో భారతదేశ పరపతి గణనీయంగా పెరిగిందన్నారు. దేశంలో మౌళిక సదుపాయాలు, రక్షణ రంగంలో ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ ఎదిగిందన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు లకన్‌వ్యాస్, రాయల రాంబాబు, నాయకులు బాసాని నాగేష్, రెహమాన్, గణేష్‌నాయక్, మనోహర్, నారాయణ, ఉపేందర్ పాల్గొన్నారు.

బావిలో పడి యువతి మృతి

డోర్నకల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో యువతి మృతి చెందిన సంఘటన వెన్నారం రెవెన్యూ పరిధిలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం. మహబూబ్‌నగర్ జిల్లా గుండేడు మండలం నాంచర్ల గ్రామానికి చెందిన గున్ని సురేఖ (20) యువతి కుటుంబసభ్యులతో కలిసి విజయవాడ-నాగ్‌పూర్ జాతీయ రహదారి నిర్మాణ కార్మికురాలుగా పని చేస్తుంది. శనివారం మధ్యాహ్నం సురేఖ భోజనం చేసిన అనంతరం కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లివస్తానని కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లింది. ఎంతసేపటికి సురేఖ రాకపోవడంతో ఆమె వెళ్లిన దారిలో కుటుంబసభ్యులు, తోటి కార్మికులు వెళ్లి చూడగా బావి వద్ద సురేఖ చెప్పులు, టవర్ కన్పించడంతో వారు బావిలో చూశారు. వారికి సురేఖ విగతజీవిగా కన్పించడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని బావి నుంచి సురేఖ మృతదేహం వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు.

బంజార సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాల అదనపు గదుల ప్రారంభం

గార్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో అనాథ విద్యార్థుల కోసం దాతల సహకారంతో బంజార సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల అదనపు గదులను ఇల్లందు ఏరియా సింగరేణి మేనేజర్ కృష్ణయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా దాతల సహకారంతో బీఎస్ఎస్ అధినేత తేజావత్ జోగిరాంనాయక్ అనేక మంది అనాథ విద్యార్థులను విద్యనందిస్తున్నట్లు చెప్పారు. బీఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలకు సింగరేణి సంస్థ కూడా తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బంజార మహిళలు సంప్రదాయ నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జోగిరాంనాయక్, బీఎస్ఎస్ మేనేజర్ సేననాయక్, పలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

తొర్రూరు, జూన్14 (ఆంధ్రజ్యోతి) : యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని జిల్లా ఆయుర్వేద వైద్యుడు కిరణ్‌కుమార్ అన్నారు. ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ఆయుష్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా ప్రత్యేక యోగా శిక్షణ చేపడుతున్నారు. శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వికాస తరంగిణి సభ్యులకు, భక్తులకు యోగాపై అవగాహన కల్పించి, మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరికి యోగా అవసరం అన్నారు. ఆహారపు అలవాట్లను ఎప్పటికప్పుడు మార్చుకోవాలని, వయసు రీత్యా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. ఈ నెల 21న యతిరాజారావు పార్కులో నిర్వహించే యోగా దినోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా శిక్షకులు మురళీకృష్ణ, రాధ, మ్మడి రాంబాబు, కృష్ణమూర్తి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు : సీపీఎం

మహబూబాబాద్ టౌన్, జూన్14 (ఆంధ్రజ్యోతి) : విప్లవకారుడు చేగువేరా పోరాట స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విప్లవకారుడు చేగువేరా జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు కురవిరోడ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఏర్పాటైన భూపోరాట కాలనీకి చేగువేరానగర్‌గా నామకరణం చేసి బోర్డును ఏర్పాటు చేశారు. తొలుత చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి భూక్య రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ విప్లవకారుడు చేగువేరా అడుగు జాగల వైపు యువత ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కుల, మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని చెప్పారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, కుమ్మరికుంట్ల నాగన్న, భాగ్యమ్మ, వెంకన్న, శ్రీను, ఎమ్డీ. రజాక్, మహేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

కేసముద్రం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలో అమినాపురం భూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండోరోజు శనివారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, వేదవిన్నపాలు, నిత్య పూర్ణాహుతి, సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, బేరి పూజ, దేవత ఆహ్వానం, ఎదుర్కోలు ఉత్సవం తదితర పూజా కార్యక్రమాలను ఆరుట్ల హేమంతాచార్యుల బృందంచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరై పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ బాధ్యులు వోలం మురళి, బచ్చు పరమేశ్వర్, కోయగూరి యాకూబ్‌రెడ్డి, అంబటి మహేందర్‌రెడ్డి, బాణాల నాగరాజు పాల్గొన్నారు.

రూ.100 కోట్ల మంజూరుపై హర్షం

● సీఎం, నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



అమినాపురంలో సీఎం రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న అంబటి మహేందర్‌రెడ్డి

కేసముద్రం, జూన్14 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయడంపట్ల హర్షం వెలిబుచ్చుతూ అమినాపురంలో శనివారం డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సీఎం ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మునిసిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి అంతర్గత రోడ్లు, సైడు కాల్వల కోసం రూ.100 కోట్లను మంజూరు చేశారని, పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ భట్టు శ్రీను, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, జన్ను కట్టయ్య, సామ సుధాకర్‌రెడ్డి, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కదారి నాగేంద్రబాబు, లకావత్ బాలు, యాకయ్య, బి.రమాదేవి పాల్గొన్నారు.

మానుకోటకు అదనంగా 1000 ఇళ్లు

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మంత్రి పొంగులేటికి అదనంగా ఇళ్ల మంజూరు కోసం విజ్ఞప్తి చేస్తున్న ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి అదనంగా మరో 1000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ తెలిపారు. హైదరాబాద్‌లో గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మానుకోట ఎంపీ పోరికబలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ శనివారం కలిశారు. మానుకోట నియోజకవర్గానికి 3500 పోను అదనంగా 1500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఆదివాసీ, గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని తాము కోరడంతో అందుకు స్పందించి నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు.

విమాన ప్రమాద మృతులకు నివాళులు

మహబూబాబాద్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ పట్టణ శివారు బీసీ కాలనీలో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శుక్రవారం రాత్రి చిన్నారులు నివాళులర్పించారు. బీసీ కాలనీలో చిన్నారులు కొవ్వొత్తులను వెలిగించి విమాన ప్రమాద బాధితులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామరాజు చంద్రలేఖ మాట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆశయాలతో ప్రయాణిస్తున్న వారి జీవితాలు అర్థాంతరంగా ముగియడం దురదృష్టకరమన్నారు. చిన్నారులు రమ్యశ్రీ, మాన్వితరెడ్డి, రిత్విక్ రామరాజు, మృదుల, సాయిశ్రీ, అంజూమ్, యశ్వంత్, గౌతమ్, అజీమ్, వర్షిత, శాన్వి పాల్గొన్నారు.

క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీయాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ఆణిముత్యాల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాలని బ్యాడ్మింటన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్‌రెడ్డి అన్నారు. స్థానిక గిరిజన భవన్‌లో మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎండీబీఏ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం. జితెందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పింగిలి రమేష్‌రెడ్డి మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి 75 జట్లు పోటీల్లో పాల్గొనగా, ఇందులో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోశాధికారి నాగకిషన్, మానుకోట జిల్లా కార్యదర్శి కొమ్ము రాజేందర్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ సర్వయ్య, సాంబమూర్తి, కొప్పుల శంకర్, శ్యామ్, కిషోర్, శ్యాంప్రసాద్, ప్రవీణ్, కుంజ సతీష్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మన్ మృతి

డోర్నకల్ (మహబూబాబాద్ జిల్లా), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై లైన్‌మెన్ మృతి చెందిన ఘటన శనివారం డోర్నకల్ శివారు మున్నేరు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.

డోర్నకల్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న బోగి క్రాంతికుమార్ (42) డోర్నకల్ శివారు మున్నేరు సమీపంలో ఎల్‌సీ తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వ్యవసాయ మోటారుకు కనెక్షన్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా విద్యుదాఘతానికి గురై ట్రాన్స్‌ఫార్మర్ గద్దెపై నుంచి కిందపడ్డాడు. ఇదిగమనించిన రైతు చూడగా లైన్‌మెన్ క్రాంతికుమార్ స్పృహకోల్పోయి ఉండడంతో పక్కనే ఉన్న వారికి సమాచారం అందించాడు. వారు వెంటనే విద్యుత్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకుని విద్యుత్‌శాఖ అధికారులు అతనిని ద్విచక్రవాహనంపై రోడ్డు వరకు తీసుకువచ్చి 108 అంబులెన్స్‌లో ఎక్కించి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతన్ని పరీక్షించిన వైద్యులు అప్పటికే క్రాంతికుమార్ మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటన స్థలాన్ని ఎస్సై గడ్డం ఉమ సందర్శించి, మృతి గల కారణాలను తెలుసుకున్నారు.

ఇనుగుర్తిలో 'కుర్చీతాత'



పెద్దబస్టాండ్‌లో గ్రామస్థులతో మాట్లాడుతున్న కుర్చీతాత

ఇనుగుర్తి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కుర్చీని మడతపెట్టి...డైలాగ్‌తో సామాజిక మాధ్యమాల్లో కుర్చీతాతగా ప్రాచుర్యం పొందిన హైదరాబాద్‌కు చెందిన షేక్ అహ్మద్ పాష ఇనుగుర్తి మండల కేంద్రం పెద్దబస్టాండ్‌లో శనివారం సాయంత్రం ప్రత్యక్షమయ్యాడు. గ్రామస్థులు ఆయన్ను గుర్తించి ఆయనతో వీడియోలు తీసుకున్నారు. ఆయన వ్యక్తిగత పరిచయాన్ని ఆంగ్లంలో తెలుపగా ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై గ్రామస్థులు ప్రశ్నించగా సమాధానం ఇచ్చాడు. ఈ వీడియో స్థానిక సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.



పోగుల శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సాంబశివరావు

శ్రీనివాస్ మృతి సీపీఐకి తీరనిలోటు

● పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కురవి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే సైద్ధాంతిక నిబద్ధతగల పోగుల శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కురవి మండలం రాజోలులో శనివారం పోగుల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా సీపీఐలో క్రియశీలకంగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ కృషి చేశాడన్నారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి విజయసారథి, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి కర్నం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్‌రావు, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, కలగూర నాగరాజు, బొల్లు వెంకన్న, రవి, లోకేష్, నాగార్జున పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

పెద్దవంగర, జూన్14 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన చిన్నవంగరలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. మే 31వ తేదీన చిన్నవంగర గ్రామానికి చెందిన వల్లపు అశోక్ (45), జలగం మల్లయ్య (50) తమ పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామానికి వెళ్లారు. తిరిగి చిన్నవంగర గ్రామానికి వస్తున్న క్రమంలో చెర్లపాలెం గ్రామ శివారులో రోడ్డుపై తెగి పడి ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు ద్విచక్రవాహనానికి తగలడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా వల్లపు అశోక్ అదేరోజు మరణించాడు. జలగం మల్లయ్య చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతి చెందిన మల్లయ్యకు భార్య, కుమార్తె ఉన్నారు.

